10

Reg. No. 757

అభినవసరస్వతి

యను నొక మాసపత్రిక.

నాగరఖండ స్వర్ణకారవ్యవహారాది బహుగ్రంథకర్తయగు
జానపాటి పట్టాభిరామశాస్త్రిచే
ప్రచురింపఁబడుచున్నది.
జానపాడు.

సంపుటము 19 { 1927 సం॥ అక్టోబరు నెల. } సంచిక 7

విషయములు.

చందానిర్ణయము సంవత్సరమునకు

ప్రధానపోషకులకు రు 25 0 0 సహాయులకు రు 5 0 0

పోషకులకు రు 10 0 0 చందాదారులకు 3 0 0

Printed at the Chandrika Press, Guntur,
and published at Janapadu by the Editor, Astavadhani
Janapati Pattabhirama Sastry,
author of Nagarakhandam, Swarnakaravyavaharam.
etc., etc.

ప్రధానపోషకులు.

౧ శ్రీ శ్రీ జగద్గురు విరూపాక్ష స్వాములవారు, చితాపూరు.
౨ శ్రీ శ్రీ జగద్గురు పుష్పగిరి స్వాములవారు, జనగాం.
౩ బాకరాజు పరాంకుశరావుదేశాయిగారు. యాదవరం.
౪ రామసింగుగారు- నెల్లుట్లపాపురసంస్థానముల మేనేజరు- నెల్లుట్ల.
౫ శ్రీమద్వేంకటశేషారెడ్డి రామచంద్రారెడ్డి దేశముఖుగార్లు, అల్లాదుర్గసంస్థానము.

పోషకులు.

౧ శ్రీ శ్రీ జగద్గురు అభినవ విరూపాక్ష పీఠాధిపతులు, విశాఖపట్టణంజిల్లా.
౨ ఎనమండ్రే లక్ష్మీనరసింహముగారు, మర్చెంటు, బెజవాడ.
౩ రాజా వెంకటాద్రియప్పారావు, బహదరుగారు, వుయ్యూరుయెస్టేటు.
౪ రాజామంత్రిప్రగడ వెంకటహనుమంతరావు, రాఘవరావుగార్లు, లింగగిరి.
౫ తంగెడ నరసింహారావుగారు, కరణం, మోర్జంపాడు.
౬ శ్రీరామయాంబికా పుస్తకభాండాగారము, లక్ష్మీనర్సాపురము.
౭ లింగాల వెంకటరెడ్డి దేశముఖుగారు, కుందవరము
౮ చారబుడ్డి రత్నారెడ్డిపటేలుగారు, న్యాలపోగుల
౯ టి. లక్ష్మణసింగుగారు, జోనగాం
౧౦ నెల్లుట్ల నరసింహారావుగారు, జోనగాం
౧౧ రంగాచార్యులుగారు, ముక్త్యారు, దేశముఖు, మసీదుపల్లె.
౧౨ పేకులపల్లి కృష్ణారెడ్డిగారు, కేశవాపురము.
౧౩ జాగర్లమూడి కుప్పుస్వామినాయడుగారు, కారంచేడు
౧౪ పిశుపాటి వెంకటరాయశర్మగారు, కరవది
౧౫ శ్యామాపంతుల వెంకటేశ్వరరావుగారు, తహశీల్దారు, ఇంగోలి.
౧౬ గూడూరి వీరసాంబశివరావు సర్దేశపాండ్యాగారు, మానెకొండూరు
౧౭ కొత్వాలి వెంకటేశ్వరరావుగారు, సంగెం
౧౮ లింగాల రంగారెడ్డి దేశముఖు, గణపురం,

సహాయులు

౧ వావిళ్ళ వెంకటేశ్వరశాస్త్రిగారు, చెన్నపట్టణము.
౨ బుడంపాటి సుబ్బయ్యగారు, మర్చంట్, కాకినాడ
౩ సంగెం రామారావుగారు, కుంటపల్లి.
౪ పెద్దిభట్ల వీరయ్యగారు, ప్లీడరు బెజవాడ
౫ నెల్లుట్ల కేశవరావు దేశముఖుగారు, నెల్లుట్ల
౬ రంగావజ్ఝల రంగయ్యగారు, నర్సారావుపేట
౭ నారాయణరావుగారు, బాతారుపల్లె

అభినవసరస్వతి

సంపుటము ౧౯ { జానపాడు / ప్రభవ సం॥ ఆశ్వయుజమాసము } సంచిక ౭

పల్నాటిభక్తసమాజ చతుర్థసమావేశము

స్వస్తిశ్రీ ప్రభవనామసంవత్సర చైత్ర శు ౧౦ లు శ్రీ పల్నాడు తాలూకా శ్రీ సనాతనభక్తసమాజ చతుర్థసమావేశము వాడపల్లి గ్రామంబున ప్రారంభమై ఉదయం పురసంకీర్తన గావింపబడి 9 ఘంటలకు శ్రీ రాధాకృష్ణ స్వామివారిని ప్రతిష్ఠించి శ్రీ పుల్లాభొట్ల పాపావధానిగారు శ్రీ ఘటం సీతారామావధానిగారు శ్రీ దేవరపల్లి సుబ్బావధానులుగారు మొదలగు సంఘసభ్యులెల్లరు పూజాకైంకర్యమును నెరవేర్చి శ్రుతిపారాయణయు నామసంకీర్తనంబును తరంగ అష్టపది అధ్యాత్మసంకీర్తనం బొనర్చి కృతకృత్యతంగాంచిరి. పిమ్మట కార్యదర్శినైన నేను ప్రారంభోపన్యాసమును వచించి కార్యక్రమమును వెల్లడించితి. తరువాత శ్రీ సంఘాధ్యక్షులగు కంభంపాటి సీతారామశాస్త్రిగారు కర్మయోగ భక్తియోగములనుగూర్చి ఉపన్యసించిరి. తరువాత శ్రీ లంక సీతారామశాస్త్రిగారు వేదాంతోపన్యాసమును వచించిరి. పిమ్మట శ్రీ చేతనభొట్ల వెంకటకృష్ణశాస్త్రిగారు శ్రీ లంక రామయ్యగారు యీ లక్ష్మయ్యగారు వెంపటి వీరరాఘవయ్యగారు మొదలగు సంఘసభ్యులెల్లరు భక్తిపారవశ్యత తరంగసంకీర్తనగావించిరి. భోజనానంతరం శ్రీ ఘటం మాణిక్యశాస్త్రులుగారు భాగవత పురాణమును సుందరముగా వచించిరి. సంధ్యావందనానంతరం శ్రీ స్వామివారి ప్రదోషపూజయు శ్రీ దీపాల అచ్చయ్యగారిచే జానకీశపథంబను హరికథయు సకలజన కర్ణామృతముగా చెప్పబడెను. ఆరోజే ప్రభాతసేవయు చేసి కృతకృత్యులైరి. ఇట్లు మొదటిరోజు కార్యక్రమము

జరిగెను. రెండవరోజు మునికృష్ణాసంగమస్థలమందున సకల భక్తులు స్నానమును నెరవేర్చుకొని గోవిందనామసంకీర్తనంబుల కోలాహలప్రవేశము నొనర్చి శ్రీ స్వామివారి ప్రాతఃకాలపూజయు శ్రుతిపారాయణమును నామసంకీర్తనంబును తరంగాదిసంకీర్తనంబును గావించిరి. తరువాత శ్రీ సంఘాధ్యక్షులగు కంభంపాటి సీతారామశాస్త్రిగారు గీతాభాష్యమును సకల జనులకు తేటతెల్లముగా వచించిరి. పిమ్మట తరంగ అధ్యాత్మకాలక్షేపణలతో భోజనసమయం బయ్యెను. భోజనానంతరమున శ్రీ లంక శివయ్యశాస్త్రిగారు భాగవతపురాణమును వచించిరి. సంధ్యావందనానంతరంబున శ్రీ స్వామివారి ప్రదోషపూజయు శ్రీ లంక సత్యనారాయణగారి హరికధయు శ్రీ మొదలి సుబ్బయ్యగారి మృదంగ వాద్యమును సకలజనులకు వింతయగు సంతసమును గూర్చెను ఆరోజుగూడ ప్రభాతసేవ యొనర్పంబడియె. మూడవరోజు శ్రీ స్వామివారి ప్రాతఃకాలపూజయు శ్రుతిపారాయణ నామసంకీర్తనంబులు గావించిరి. తరువాత శ్రీ ఘంటమాణిక్యశాస్త్రిగారు భాగవతపురాణమును వచించి సకలజనులను ఆనందసాగరంబున ముంచెను. తరువాత శ్రీ వెంపటి కోటయ్యశాస్త్రులుగారు సంఘమునకు వచ్చిన ప్రేక్షకులకు అప్పుడప్పుడు మార్గమునగలుగు బాధలనున్ను పిమ్మట సమావేశ కార్యక్రమాలోకనంబునగలుగు ఆనందంబును గూర్చి ఉపన్యసించిరి. భోజనానంతరమున శ్రీ దీపాల అచ్చయ్యగారు హరికధను చక్కగా వచించిరి. సంధ్యావందనానంతరం పూజాపరాకులును శ్రీ అవధానులందరు స్వస్తివాచనమును నడిపిరి. పిమ్మట శ్రీ పిరాట్ల శ్రీశైలశాస్త్రిగారి హరికధయు ప్రభాతసేవయు మున్నగు కార్యక్రమములచే వాడపల్లి నిలయులగు ప్రజల అదృష్టంబున నీ సమావేశము విజయమును బొందెను. ఈ సమావేశమునందు సర్వ సమయములయందును శ్రీ నారాయణంభొట్ల సుబ్బయ్యగారు ఓపికతో పిడేలు వాద్యమును చూపుచూ శ్రీ స్వామివారి అనుగ్రహపాత్రుడాయెను. ఈ సంఘమును పిలిపించి చక్కని ఆతిధ్యము నిచ్చి ప్రియప్రసూసలకోర్చి తాము

తరించి ప్రజల తరింపచేసిన శ్రీ తిరుపతి రామయ్యగారికిని శ్రీ రామునగు రామకృష్ణయ్యగారికిని నీ సమాజాధిదేవతయగు శ్రీ రాధాకృష్ణస్వామివారు పుత్రపౌత్రాభివృద్ధియు దేహాంతంబున మోక్షంబును బ్రసాదించుగాక. తిరిగి శ్రీ సనాతనభక్తసమాజ అయిదవ సమావేశము తంగెడగ్రామమునకు శ్రీ సోమయాజుల అప్పయ్యగారిచే ఆహ్వానింపబడినది. ఈ సమావేశమునకు ౩౧ మంది సభ్యులు దయచేసి యీ కార్యక్రమము నుద్ధరించి నందులకు నే నెంతయు కృతజ్ఞుడను.

భక్త సమాజము

సుమారు నాలుగైదు వత్సరములనుండి గుంటూరు మండలమున దినదినప్రవర్ధమానముగ విరాజిలుచున్న భక్తసమాజము కడు శ్లాఘాపాత్రముగను బవిత్రతముగను నున్నయది. కలౌ సంకీర్త్య కేశవము శాస్త్రము ననుసరించి భక్తజనులచే నాచరింపబడు భగవన్నామ సంకీర్తనము భగవద్గుణానువర్ణనము గానరసయుక్తమగుచు బండితపామరుల నానందింపజేయుననుట కించుకయు సంశయము లేదు. వేదశాస్త్ర విశ్వాసము తగ్గి వర్ణసాంకర్యమగు నీకాలంబున నియ్యది తరణోపాయంబనుట నిశ్చయము. వివాహాది కృత్యములు ప్రతిపురుష నియతములైనను పరలోకసౌఖ్యావహమగు నిట్టి మహాకార్యమునకు దూరదూరస్థలములనుండి భక్తజనులు విచ్చేయుటయు నట్టి భక్తజనుల కన్నపానాది సౌకర్యంబుల శ్రద్ధాభక్తులతో నాహ్వానసంఘమువా రాచరించుటయు భారతవర్షపు బూర్వాచారపు నడవడికి దగ్గియుండ లేదు. ఇట్టి మహాకార్యము మరికొన్ని వైదికసంస్కారములతో గూడి యున్నయెడల రత్నములుదాపిన సౌవర్ణాభరణములుబోలె శోభాతి

శ్రేయావహంబగును. పండిత గ్రాహ్యంబును నగును గాన గొన్ని హితోపదేశంబుల విన్నవించెదను. గుణముండిన నీసంఘమువారు గ్రహింతురుగాత. ఈ సంఘమువారు సంధ్యా బ్రహ్మయజ్ఞ వైశ్వదేవాది కృత్యంబులయం దాదరముతగ్గి భక్తియను పేర నియమోల్లంఘనము గావించుచున్నారు. ఇది కడుంగడు శోచనీయము. అశాస్త్రీయము. శ్లో॥ యతఃప్రవృత్తి ర్భూతానాం యేనసర్వ మిదం తతం స్వకర్మణా తమభ్యర్చ్య సిద్ధిం విందతి మానవః॥ యని శ్రీకృష్ణభగవానుడర్జునునకు స్వధర్మానుష్ఠానమువలననే చిత్తశుద్ధియు బరంపరయా మోక్షమును గలుగునని యుపదేశించెను. స్వస్యకర్మ స్వకర్మ. స్వకర్మ యనగా బ్రాహ్మణ క్షత్రియాదుల కాయాకాలములందు జేయదగినవని శ్రుతిస్మృతులయందు విధింపబడిన ధర్మములు. అట్టివే సంధ్యావందన ఔపాసన బ్రహ్మయజ్ఞ వైశ్వదేవాది స్మార్తకర్మములును నగ్నిహోత్ర దర్శపూర్ణమాసాది శ్రౌతకర్మలును. అట్టివాని నుపేక్షించుట భగవదాజ్ఞోల్లంఘన మనకతీరదు. భగవదాజ్ఞోల్లంఘనము జేయుట యెట్టిపనియో తోచదు. ఇదిగాక యీ భక్తసంఘములోని యుపన్యాసకులును గాయకులును దఱచుగా వైదికకర్మానుష్ఠానపరుల వెక్కిరించుటగలదు. దీనికి వీరి యవివేకమే మూలమై యుండును. శ్లో॥ కషాయపంక్తిః కర్మాణి జ్ఞానంతు పరమాగతిః । కషాయే కర్మభిః పక్వే తతో జ్ఞానం ప్రవర్తతే॥ అని విష్ణుపురాణమున సత్కర్మానుష్ఠానము సర్వపాపక్షయకరమనియు జిత్తశుద్ధిప్రదమనియు బోధించుచున్నది. విష్ణుభక్తుల మనుకొనువా రట్టి విష్ణుపురాణ వాక్యముల బాటింపవలదా ? భక్తిని జ్ఞానమును స్తుతించెడి కొన్ని యర్థవాదవాక్యముల సమన్వయము చేసికొనజాలక కర్మానుష్ఠానము నిష్ప్రయోజనమనియు భక్తియే మము గడతేర్చుననియు దలంచుట శాస్త్రీయమగునా ? అట్లు శాస్త్రీయమైనయెడల బరమభక్తుడగు నర్జునునకు శ్రీకృష్ణుడు యుద్ధాచరణాది క్షాత్రధర్మము నేలబోధించును భక్తుడు స్వధర్మత్యాగము చేసిన దోషములేదనియే భగవదభిప్రాయ మయిన

మొదల నర్జునుని యుద్ధమాచరింపుమనెడి భగవద్వాక్యమున కేమి యర్థము. యుద్ధాత్మకమగు స్వధర్మము మానినను నర్జునునకు భగవద్భక్తి కలదు గనుక కృతార్థతకు లోపముండదుకదా. తన యవసరమునుబట్టి భారతయుద్ధమునకై యర్జునుని మోసముతో భగవంతుడు ప్రోత్సాహ పరచెనని యనుట యుక్తము కాదుకదా. సర్వశక్తులుగలిగి నిష్కాము డగు పరమేశ్వరు డటు లేలచేయును. కాన స్వస్వధర్మాచరణము కంటె పథ్యము మానవునకు మరియొండు గానము. స్వధర్మావిరుద్ధ మగు భక్తియే భక్తియనబడును. పురాణములయందు భక్తిజ్ఞానవైరా గ్యములలో నొక్కొకదాని బ్రశంసించునపుడు తక్కినవాని నంతకంటె తక్కువవానిగా వర్ణించును. అచ్చట వర్ణ్యప్రాశస్త్యమే గ్రహింప దగినది కాని తదితర పదార్థనిందయందు శాస్త్రతాత్పర్య ముండదు. నహినిందా నిందితుం ప్రవృత్తా అపితు స్తవ్యం స్తోతు మను మీమాం సాన్యాయ మీ యర్థమును స్ఫుటపరచును. శ్రుతులయందుగాని పురాణములయందుగాని వర్ణింపబడిన నిందకు స్వార్థమందు దాత్పర్యము లేదు. స్తుతింపదగిన పదార్థముయొక్క స్తవమందే యీ నిందకు తాత్పర్యమని దీనిభావము. జైమినిమహర్షి యనేకాధికరణములలో నీ న్యాయముచేతనే శ్రుత్యర్థసమన్వయము చేసెను. గ్రంథవిస్తరభీతిచే నాయధికరణము లుదాహరింప దలంపను. ఈ న్యాయమును గమ నింపకయే శైవ వైష్ణవాదులును దత్తద్దేవతాప్రాధాన్య మవలంబించి యితరదేవతా నిందకులని యుపయశంబునకు బాత్రులైరి. ఇదిగాక యీ భక్తసమాజములోని యుపన్యాసక ప్రముఖులు కొందరు జ్ఞానముతో బనిలేదనియు భక్తియే కైవల్యమునొసంగుననియు శ్రవణ మనన నిది ధ్యాసనములతోగాని గురూపసదనముతోగాని పనిలేదనియు బోధింప జొచ్చిరి. ఇయ్యది కేవలము శ్రుతిస్మృతివిరుద్ధము. "త మేవం విద్వా నమృత ఇహభవతి నాన్యః పంథా విద్యతేయనాయ" యను శ్రుతి జ్ఞానముగలవాడే మోక్షము జెందును. మోక్షమున కింకొకమార్గము లేదు. అని ఘంటాఘోషముగా జాటించుచున్నయది. శ్లో॥ యదా చర్మవ దాకాశం వేష్టయిష్యంతి మానవాః । తదా శివ మవిజ్ఞాయ

దుఃఖస్యాంతో భవిష్యతి॥ యను శ్రుతి చర్మమువలె నాకాశమును జుట్టగలిగినప్పుడు జ్ఞానము లేకయే కైవల్యము గలుగునని చెప్పెను. అనగా నాకాశము చుట్టుట కెటుల వలనుపడదో యటులే జ్ఞానము లేక కైవల్యము లభింపదని దీని భావము. శ్లో॥ నహిజ్ఞానేన సదృశం పవిత్రమిహవిద్యతే యనియు జ్ఞానాదేవతు కైవల్యమనియు ఏతద్బుధ్వా బుద్ధిమాన్స్యాత్ కృతకృత్యశ్చ భారతయనియు స్మృతివచనము లీ యర్థమునే చెప్పుచున్నవి. శ్లో॥ జ్ఞానవిహీన స్సర్వమతేన ముక్తింనభజతి జన్మశతేన యని లోకాచార్యులగు శ్రీ శంకరు లిట్లు నుడివిరి. సిద్ధాంత రహస్య మిట్లుండగా జ్ఞానముతో బనిలేదని చెప్పుట సాహసము. అథవా అజ్ఞానమూలము. వీరిట్లు చెప్పుటయేకాక భక్తసమాజ సభా వేళ కాలములో జీవబ్రహ్మైక్యనిరూపణపరములగు నుపన్యాసములకు గాని భాష్యాది గ్రంథశ్రవణములకుగాని యవకాశ మొసంగక కేవల గానరసప్రధానములగు భజనములతోడను గర్మజ్ఞానముల నిందలతోడను గాలముగడపుట యుచితముగా గనుపట్టదు మోక్షమనునది మూడు తెరంగులు. క్రమముక్తి, జీవన్ముక్తి, విదేహకైవల్యమని వీని పేరులు జీవన్ముక్తి విదేహకైవల్యములు జ్ఞానైకసాధ్యములు. వానికి భక్తి పరంపరాసాధనమేకాని సాక్షాత్సాధనము కాదు. క్రమముక్తి అనగా బ్రహ్మలోకప్రాప్తి. ఈ బ్రహ్మలోకమందే వైకుంఠ కైలాసాదు లంతర్భూతములు. క్రమముక్తులు నాలుగుతెరంగులు. సాలోక్య సామీప్య సారూప్య సాయుజ్యములని వానికి పేళ్ళు. సాలోక్యమనగా నా దేవుని లోకములో నివసించుట సామీప్యమనగా నాయనకడ నివసించుట. సారూప్యమనగా నాయనను బోలిన యాకారముగలిగి వర్తించుట. సాయుజ్యమనగా నట్టి సగుణబ్రహ్మమే తానగుట. ఇత్యాది శ్రుతి బోధితములగు దహర శాండిల్య ఉపకోసల విద్యాద్యుపాసనాసాధ్యములు. భక్తిసాధ్యములని యేశ్రుతియందును జెప్పబడియుండలేదు. ఇక భక్తి కుపయోగ మెట్లనిన, శ్లో॥ యస్యదేవే పరాభక్తిః యథాదేవే తథాగురౌ తస్యైతే కథితాహ్యర్థాః ప్రకాశంతే మహాత్మనః॥

అను శ్వేతాశ్వతరశ్రుతి గురుదేవతాభక్తిగలవానికి గురూక్తములగు నర్థములు ప్రకాశించునని చెప్పుచున్నది. భక్తియనగా ననురాగాతిశయము. అనురాగము ప్రేమ పర్యాయపదములు. శుద్ధసత్త్వప్రధానుడయిన భగవంతుని ప్రేమించినవాడు భగవత్కృపాపాత్రుం డగుననియు నట్టిభగవంతుని కరుణచేతను తద్రూపుడగు గురువు కరుణచేతను జ్ఞానము లభించుననియు శ్రుతిస్మృతులు చెప్పుచున్నవి. కాన నీ భక్తసంఘమువారు జ్ఞాననిరసనమును మాని జ్ఞానప్రదములగు గ్రంథశ్రవణములకును నట్టి యుపన్యాసములకును దగినంత యవకాశమును దమ నియమితకాలములలో నొసంగి సత్కర్మానుష్ఠానపరులై యీసభ్యులలో నొక్కరొక్కరైనను బ్రతిసంవత్సరము వైశ్వదేవాధానాది కృత్యము లొనరించుచు గర్మఠుల బరిహాసముచేయుట మాని శివవిష్ణ్వాది భేదభావనలు గూడ మాని సాత్వికభక్తిపరులై వర్తింపవలయునని కోరుచున్నవాడను. అటు చేయలేని శ్లో॥ ధ్యానం మ్లేచ్ఛే దయాజైనే భక్తి ర్భాగవతే జనే తథాపి నరకంయాంతి హింసా మాలిన్య నిందనైః॥ అను సభియుక్తోక్తికి బాత్రులగుదురు గాన నీసంఘములోని ప్రాజ్ఞులగు కార్యదర్శులును నధ్యక్షులును నీహితమును గ్రహింపనగును. మేము భక్తిమహిమ నెఱుంగక యీవ్యాసము వ్రాయలేదు. భక్తి మూడు తెరంగులు. కర్మమిశ్రభక్తియనియు, కేవలభక్తియనియు, జ్ఞానమిశ్రభక్తియనియు. కర్మమిశ్రభక్తికి వసిష్ఠాదులు నిదర్శనము. జ్ఞానమిశ్రభక్తికి సనకసనందనాదు లుదాహరణము. కేవలభక్తియన్ననో మైమరచి వర్ణాశ్రమధర్మములం బాటింపక యత్కించభూతం ప్రణమే దనన్య యని శ్రీమద్భాగవతమునం జెప్పబడినరీతిని హరిమయము విశ్వమంతయు నని పోతన చెప్పినరీతి భావించి వర్తించుట. మనము కేవలభక్తిననుసరింపదగిన స్థితిలో లేమన్నమాట మనహృదయములకే తెలియును. సర్వభూతములను హరిమయమని భావించి నమస్కరింపగలమా? సర్వాత్మనా భేదభావనపడనాడుట మనకు సాధ్యమా? అట్టివారలు కొందరు మహనీయు లుండిన నుందురుగాక మనము కర్మమిశ్రభక్తిమాత్రము విడనాడజనదు. ఇదియే మనకు శ్రేయస్కరము.

ఇదిగాక యీసంఘములో జరుగు హరికథా కాలక్షేపకాలమున శ్రీకృష్ణలీలల నభినయించుట కలదు. శ్రీకృష్ణుడు గోపబాలురతో గలసి చల్దులారగించు కీర్తనముల బాడునప్పుడు గాయకుడు సభలో తానును చల్దులారగింపగడంగును. ఇది యకార్యమని చెప్పినవారిని భక్తిశూన్యులుగా భావించును. ఇది యంతయు నసంగతము. శ్రీకృష్ణుడె గోపికలతో రాసక్రీడ సలిపెనని మన మట్లునలుపుట యుక్తమగునా? శ్రీకృష్ణుడు దావాగ్నిని కబళించెనని మన మట్లుచేయగలమా? యథా సంభవముగా చేయుడమన్నను కొందరు పరవనితలతో నైనను గలయుట యుక్తమగునా? కాదుగనుకనే నదేవచరితం చరేత్-ఋషీణాంవచనం సత్యం-అని మహర్షులు చెప్పినట్లు నడువవలెగాని వారునడచినట్లు నడువ కూడదని శ్రీశుకులే నుడివిరి. గనుక భగవత్కథల నానందముతో నాలకింపవలెగాని యభినయించుట సాధ్యము కాదు. అదియొకప్పుడు విధి నిషేధములు మీరి యుచ్ఛృంఖలతకు హేతువగును. ప్రాజ్ఞులగు పండితుల కుపన్యాసముల కవకాశ మీయని యెడల నీ సంఘమునకు ధర్మజ్ఞానరహస్యము లెట్లుతెలియును? భక్తిస్వరూప మయినను వీరి కెట్లుతెలియును? సామాన్యప్రాజ్ఞుల చర్విత చర్వణములు జ్ఞానాభివృద్ధిసాధకముగావు. ఇట్టిసమయములో నాస్తికులకును నవనాగరికులకును అవకాశమీయకూడదుగాని ప్రమాణబద్ధులగు శాస్త్రజ్ఞుల కవకాశ మిచ్చితీరవలెను. ప్రతిసభకును ప్రయత్నపూర్వకముగా నొకొ్క ప్రఖ్యాతపండితుని రావించి వారియాధిపత్యముక్రింద సభలు జరుగవలెను. అప్పుడే ఇది పండితప్రగాహ్యమును లోకోత్తరము నగును. అటుగానియెడల నిదియు నొక నాటకసమాజమును బోలును. అధిక వ్యయప్రయాసములకోర్చి కార్యభారము వహించు నీసభ్యు లిట్టిసవరణల నంగీకరించి వర్తించుట శ్రేయోదాయకమని మా యభిప్రాయము.

స్త్రీపురుషవివాహవయోనిర్ణయము.

—(:o:)—

పై శీర్షికతో ఆంధ్రమహాసభ స్థాయిసంఘకార్యదర్శిగారగు శ్రీ మద్దూరి అన్నపూర్ణయ్యగారు ప్రచురించిన తీర్మానము సవరణలు అభిప్రాయాహ్వానమును ఆంధ్రపత్రికలో దిలకించితిని. ఇదివరలో డా. గౌరుగారి ఏజ్ ఆఫ్ కన్సెంట్ బిల్ (Age of Consent Bill)ను గురించినసభలో నా యభిప్రాయమును వెలిబుచ్చవలసివచ్చుటచే నిపుడును నటులే చేయుట విధియని చేయుచున్నాడను. ఈ విషయమున పై శీర్షికచే గల్గిన కొన్ని సందియములను ముందు వ్రాక్రుచ్చవలెను.

(1) 'వివాహ' శబ్దమునకిచట పాణిగ్రహణము తాళిగట్టుట యనియా గర్భాధానమనియా తాత్పర్యము ?

(2) ఈ నిర్ణయప్రయోజనము దీనిని శాసనరూపము నొందించుటగాని ఇదివరలోనున్న శాసనమును మార్చుటగానియా లేక సంఘనిర్ణయబలముచే జరుగుదలలోనున్న యాచారమునందు అనాదరమును క్రొత్తగా స్థాపింపబడు నాచారమునందు పలుకుబడినిగల్గించి జనసామాన్యమును వినీతులజేయుటయా ?

'వివాహ'శబ్దమునకు దాళిగట్టుటయే యర్థమగువో ఈ నిర్ణయము మొత్తముమీద బ్రాహ్మణజాతికిని వైశ్యశూద్రులలో గొందరికిని మాత్రమే వర్తించును. అనగా ప్రాజాపత్యవివాహ మిప్పుడున్నమాదిరి దానినిమాత్రము ఢీకొనును. ఇట్టిప్రయత్నమునకు గారణములు (క) బాలబాలికల మనస్సులు వివాహముచే పరస్పరము సంసారసుఖోన్ముఖములయి యా భావముల దలపోయుచుంటచే శారీర మానసికా ద్వ్యభివృద్ధుల కాటంకము గలుగునని (ఖ) అపమృత్యురూపమగు కీడు వా

టిల్లుచో బునర్వివాహసౌకర్యములు లేని బాలికకు జన్మవైధవ్యము మొదలగుదురవస్థలు పట్టునని (గ) కన్యావరులు పరస్పరప్రేమచే బుద్ధిపూర్వకముగా చేసికొనిన యొడంబడిక (Contract) కానపుడు అట్టి కంట్రాక్టు వారికిగాను గార్డియనులు జరుపుటగాని దానివలన వచ్చు కిష్టవిష్టురములకు వారిని పాలుచేయుటగాని యన్యాయ్యమనియునే కద! ఇది మీ యభిప్రాయముగా నెంచుకొనుటలో బొరపాటున్నచో దిద్ద ప్రార్థితులు. లేనిచో నీక్రింది ప్రశ్నలకు సమాధానమియ్య ప్రార్థితులు.

(క) శీతోష్ణాదిస్థితి, కాలస్థితి, ఇప్పటి యాహారాదిజీవితపద్ధతులు మొదలగువానిచే బాలబాలికల కిద్దరికిని ఇపుడు 'తాళిగట్టించుచున్న వయసుచుండియు నట్టికామములు మనస్సులలో నప్రయత్నముగను ననివార్యముగను గల్గుచుంటచే పాతివ్రత్యధర్మపరులమగు మేము బాలబాలికలకోర్కులు నిశ్చయింపబడిన భార్యాభర్తలవిషయముననే ప్రసరింపవలెననియే తాళిగట్టించి దాంపత్యనిర్ణయమును జేయుచున్నాము. అనిన మీ సమాధానమేమి? అట్టియేర్పాటులేక తప్పుడుత్రోవల ద్రొక్కుచో నందుకు పూచీపడువారెవరు? అట్టికోర్కులుపుట్టకుండ నాపగలరా? మీ పాఠశాలలలోను హాస్టలులలోను నాపగల్గిరా?

(ఖ) బాలవితంతుభయమనుచో వృద్ధకన్యాభయము దుష్టకన్యాభయము మిమ్మునేలబాధించదు? సంఘములో (Unsettled Elements) అనిర్ణీతపాత్రములుండుట, కళావంతులసంఘమును రూపుమాప ప్రయత్నించు మీరెట్లొప్పుకొందురు? రజోదర్శనానంతరము కొన్నిసంవత్సరము లుపద్రవములకు బారిసేసి యధర్మభీరువులగు తలిదండ్రుల నెట్లు ఎవరు ఆదుకొందురు? ఇదియుంగాక ఏ యేర్పాటులోనైన సార్వజనికమగుదానిలో గొందరికి గొంత నొప్పిదగులకుండ నుండుట సంభవించునా?

(గ) ఇక 'కంట్రాక్టు' 'న్యాయము'మాటకు గొంతకాలమైనను పడమటిదేశమునుండి నేర్చికొన్నట్టియు నింకను జీర్ణముగానట్టియు నాపాతరమణీయములగు గ్రొత్తభావములను గట్టిపెట్టుడని ప్రార్థింపక తప్పదు. ఇది కంట్రాక్టుపద్ధతి కౌలుఖత్తులపద్ధతియుగానే కాదు. కన్యావరుల మధ్యనున్న యనురాగము వివాహహేతువగుట యొక్క గాంధర్వవిధియందు తప్ప నితరములయందు లేనేలేదు. అచటనైనను కంట్రాక్టుకాదు. సర్వాత్మనా శాశ్వతమగు నాత్మసమర్పణమే. స్త్రీ క్షేత్రము భోజ్యము పురుషుడు బీజి భోక్తయని ఇచటి సిద్ధాంతము. మీ మూలసిద్ధాంతము భేదించుచో ముందు దానిని నిర్ధారణచేయుడు. కొన్నికులములలో దప్పిపోయినపుడు జరుగు బునర్వివాహములలోనైనను బూర్వమువలెనే పూర్ణసమర్పణమే కాని కంట్రాక్టు కాదు. తప్పిపోవుట దైవికము. దంపతులు చేయునది సమర్పణము. ఇప్పటి కంట్రాక్టులు ఎట్లభిప్రాయపడి ఎట్లునిర్ణయించినను భారతీయగాంధర్వవివాహదంపతులవరకు "లేనిచో దాంపత్యము రద్దు" అను నర్థముగల షరతును బెట్టుకొనుచున్నారనుట యబద్ధము సాహసము. ఇక సుప్రసిద్ధమగు ప్రాజాపత్యవివాహములోనైనను 'ధర్మార్థకామములలో నీమెను నీవతిచరించగూడదు' అని కన్యాదాత తీసికొనునది వరుని ప్రవర్తననుగురించిన వాగ్దానమే కాని కన్యాదానమునకు భంగము తెచ్చు షరతుకాదు. మిగిలిన బ్రాహ్మదైవతార్షాదులలో నిట్టి ఛాయకూడ లేదు. అందుచే నన్యాయ మెక్కడ? వారి ధర్మశాస్త్రప్రకారము మైనరులమీద నధికారముగల తలిదండ్రులు ఇట్టిదానమును ధర్మబుద్ధితో దన పూర్వులను తర్వాతివారినిగూడ తరింపచేయుటకై చేయుచో నన్యాయమెక్కడిది? దురుద్దేశ్యమేది?

ఇదికాక వివాహశబ్దమునకు 'గర్భాధాన'మనియే తాత్పర్యమగుచో దానిసమాధానమును చివర చెప్పెదను.

(2) నిర్ణయప్రయోజనమునుగురించి కొంచెము ప్రశ్నింపవలసి యున్నది. శాసనరూపమునొందించుటయే యుద్దేశ్యమగుచో మత విషయమున దాటస్థ్యము వహించిన పరమతావలంబియగు ప్రభుత్వముచే స్వధర్మమనను సకలజనసమ్మతము కానిదానియందునను దాత్కాలికముగా వసతిచిక్కిన కొందరు ఇట్టి మార్పుల చేయించుట పాడియేనా? ఉన్నశాసనమును మార్చుటయున్నచో నిట్టిమార్పుల చేయు నధికారము అట్టిప్రభుత్వమున కున్నట్లంగీకరించుట కాలేదా? తటస్థమగు ప్రభుత్వమును ప్రలోభింపజేయుట తమకిచ్చిన స్వాతంత్ర్యమును హక్కును బోగొట్టుకొనుటయు నెట్టినీతి? ఎట్టిసామర్థ్యము? కాక, విద్యమానాచారమును నిరసించుటయు గ్రొత్తమార్గమునకు తలుకుబడిని సంపాదించుటయునే ప్రయోజనములగుచో ఈనిర్ణయము తీర్మానము నేల? పండితులయు నితరులగు వ్యుత్పన్నులయు సభలుసల్పి విషయము నేల యున్నిచోటులను చర్చింపరాదు? ఈస్థాయిసంఘము దేశమునకు ఈవిషయమున ప్రతినిధి యనగల్గునురా? ఈయధికారమును దేశీయులు మీకిచ్చిరా? ఈతీర్మానరూపమున బంపినదానికి మీరు తెల్పినట్లుగానే ప్రత్యుత్తరములు మీరనుకొన్నట్లు రానిచో —వచ్చునట్లును లేవుగద! — మీతీర్మానము నెగ్గినట్లేకాదా? అప్పుడు దాని నాచరణలో బెట్టవలసినదేకద! ఇట్టివిషయములలో నిట్టిసంఘములమీదను సంఘనిర్ణయములమీదను దేశీయుల కెంతభక్తి యాదరణ, బాధ్యతయు నున్నవో మీరుమాత్ర మెరుగనిదా? అట్టి స్థితిలో దీర్మానములను వాని నభిమానించు గతిపయవ్యక్తులను సిద్ధముచేయుట కక్షలను బెంచుట అనేకత్వమును స్థిరపరచుటగా బరిణమింపదా? కొన్నిశతాబ్దములనుండి యేర్పడిన స్థితిని ఒకదెబ్బలో ఏతంటాలైన బడి యెగురగొట్టవలెనను నాతురత యేల? ఇట్టివిషయమున నిట్టిమార్గములోనే జయ మేదేశములోనైన గల్గినను ఇచట

గల్గుట యసంభవము. ఇదివరకే మితిమీరియున్న సంఘధర్మక్షోభలకు మరింత సాయపడినవా రగుదురు. ఇది సహగమనమువంటిది కాదు. దేశీయులకు శాస్త్రమువిషయమునను ఆచారవిషయమునను నున్న భయభక్తిశ్రద్ధలలో పీసపాటైనను మీయెడ లేవు. అందులో మీరు వాడు శబ్దార్థనిర్వచనమును ప్రయోజనాదినిరూపణమును జతచేయకయె యిట్లు గవర్నమెంటువారు గెజటులోను ప్లీడర్లు పత్రికలలోను వేయు నోటీసులవలె నిట్లు ప్రచురించినమాత్రమున మీకు సమాధానములు రాజాలవు రానపుడు పైనదెల్పిన చిక్కులే వచ్చును.

ఇక "వివాహ" శబ్దమునకు "గర్భాధానమనియె" యర్థమున్న (క) "వా రిన్నిసంవత్సరము లుండవలెనని యభిప్రాయపడినారు వీ రిన్నిసంవత్సరము లుండవలెనని యభిప్రాయపడినారు" అని ఎవ్వియో రెండుమూడురకముల వయస్సులను చిత్తుతీర్మానములనుగా నుంచి దేనికి ఎక్కువవోట్లు వచ్చునో యది న్యాయమగు వయస్సుగా నిర్ణయించుటయేనా మీప్రణాళిక (ఖ) లేక ఏవయస్సునైన బ్రస్తావించు వారు ఫలానిసూత్రమును మనస్సులో నుంచుకొని ప్రస్తావించవలెనను నియమ మున్నదా? ఉన్నచో నట్టిసూత్ర మేది? (గ) ఇదియుంగాక మీ రేదైన నొకవయస్సును నిర్ణయించినను స్వాభావికముగా నంతకు బూర్వమె కామోదయ మగుచో బలాత్కారముగా నా యువ్విళు లూరు దంపతులను ఈరూల్సుచేతను ప్రాసిక్యూషను బెదరింపుల చేతను అనివార్యముగా వారు కలియుచో శిక్షచే జురు కంటించుట చేతను విడిగా నుంచగల్గుదుమనికాని దానిచే వారికి స్వాభావికముగ సర్వాంగవికాసము వచ్చుననికాని బలాత్కారనిరోధముచే నారోగ్యము చెడదనికాని మీరు నమ్ముచున్నారా? వెనుకటి కొక దొరసాని యుండెడిదట. తాను పెంచు కుక్కలలో నాడువాటిని మగవాటిని కార్తెయందు తనయనుమతిలేనిది కలియకుండుటకై వేర్వేరు కొణిదముల గట్టివేసి కయ్యో కయ్యో యని యరచినచో గొరడాతో శిక్షించు చుండెడిదట. తుద కవి యారోగ్యము చెడి పాడాయెనట.

దేశహితైషులగు నో పండితమ్మన్యులారా! తాము పైన జూపినమాదిరి వెనుకగుంటుల సరిగా విచారింపక పాశ్చాత్యపద్ధతులచే గొండకు నాగలి పట్టించినారని నానమ్మిక. అందుచే నింతవరకు మీ గమనికలోని యసందర్భములని నాకుదోచినవాటిని వాకుచ్చితిని. ఇక నా యభిప్రాయమును సూచించెదను.

ఇదివరలో మనస్మృతికారులుగూడ భిన్నభిన్నములగు వయస్సుల నాయాదేశములను కాలములను అనుసరించి యేర్పాటుచేసి యుండిరన్నమాట వాస్తవమె. కాని భరతఖండములోని యన్నిభాగములకును వారు ఒకటెమాదిరిగను నిర్ణయింపలేదు. మూలసూత్రమును మనసుచ నుంచుకొనకుండను నిర్ణయింపలేదు. కాలభేదము మాట స్పష్టమే. వోట్లుతీసికొని యసలే నిర్ణయింపలేదు. స్త్రీపురుషుల యాచారవ్యవహారములు శారీరిక మానసిక స్థితులు ఎట్లుమారిననో వాటిననుసరించి యోగజ్ఞానముచే నిర్ణయించుచుండిరి. అట్టివారిం జూచి సాకికి చెప్పుకట్టయెక్కుట పాడిగాదు. అట్టిమూలసూత్రమేదన—

ఋ॥ ఉపోప మే పరామృశ మా మే దభ్రాణి మన్యథాః
సర్వాహమస్మి రోమశా గంధారీణా మివావికా ॥

య॥ "దశస్యాంత్వా మృతాయ కగంశమూర్ధో రోమశగం
హార్ధో దేవేషు కృణుతోదువః" ॥

పైఋక్కుయొక్క కథ ఇది— భావయవ్యుడను రాజుయొక్క భార్య ఋతుమతి కాలేదని తెలిసినది. భావయవ్యుని తనభర్తను హావభావములచే గోరగా నాతని సఖు డింద్రుడనువాడు నీ వేమి సౌఖ్యము నీయగలవని యపహాసింపగా నామె భర్తతో "నన్ను వ్యర్థాంగినని తలంపకుము, తడిమిచూడుము. గాంధారదేశపు గొఱ్ఱెవలె రోమపూర్ణనై యున్నాను." (ప్ర్యాబట్రీ) అని జబాబిచ్చెను. యజుస్సు గర్భాధానసమయమున భర్త భార్యతో "అమృతత్వమునకై

దానకర్మలజేయుచు దేవతలకు బరిచర్యలజేయుచు రోమపూర్ణంబులగు మన పొదుగులవంటి యంగంబుల నదిమిపొందుము " అని యనుటను దెల్పునది.

(శాస్త్రవిషయంబగుటచే నసభ్యతాదోషము నెన్నకుందురుగాక)

వీనినిబట్టి యేమి తేలుచున్నది? రజోదర్శనము కానిండు. కాకపోనిండు - బాల దుర్బల కానిండు - దృఢకాయ కానిండు - వయస్సు పన్నెండు కానిండు - పదునాల్గు కానిండు - పదునారు కానిండు - ప్రకృతి తాను కామవికారమును ప్రేరేపింపదలచినపుడు ముపస్థేంద్రియముపై రోమోద్భేదమును జేయును. అది భిన్నవ్యక్తులను భిన్నదేశకాలంబులను బట్టి భేదించుచుండును. అట్టి రోమాభివ్యక్తి కానంతవరకు స్త్రీ భోగ్యకాదనియు అది యయినపిమ్మట భోగ్యయగుననియు ఋషులు నమ్మిరి. అందు కనురూపమగు వయస్సు లెచట నెపు డెట్లుమారెనో వాటిని స్మృతిరూపము నందించిరి. వాని ననుసరించుచున్న సనాతనధర్ములగు జనులు అట్టిమార్పు అనగా నట్టి పాకావస్థ యాలస్యముగావచ్చు బరిస్థితులు తమ బాలబాలికలలో నేర్పడినచో నప్రయత్నముగా నె దాని ననుసరించుటకు సంసిద్ధులయి యున్నారు. అట్టిపరిస్థితు లేర్పడినవి యుండురా? ఊరక మీయుపోద్ఘాతములలో నలవాటుపడిన "టైమ్ హ్యాజ్ కమ్" "సమయము వచ్చినది" యను వాక్యము నిరర్థకము. వేని నాధారము చేసికొని ఈయవస్థ మారుచుండునో అవి యిదివరకో నెట్లుండినవో యిపు డెట్లున్నవో అవి మారునంతవరకు మీప్రయత్నము లెంత సద్వీర్యములు వికటఫలానుసంధాయకములునో బాగుగ దూచి చూచినారా! అట్టివానిని మార్చుటకు బ్రయత్నించుచున్నారా?

అవి యేవియన గుప్తముగా నీక్రిందివి యనవచ్చును.

(౧) ఉండు వసతి - మెట్టనేలయా, ఇసుకనేలయా - క్రిక్కిరిసి యుండునా - విశాలములగు స్థలములు వృక్షములు మొదలగునవి గల్గి యుండునా?

(౨) జలము - స్వాభావికమా - కృత్రిమమా (కొళాయిలు-నీటి కాల్వలు - తూములు) -

(3) గాలి - ధారాళమా - బస్తీలలోవలె నశుచిభూయిష్టము దుర్గంధదూషితమునా ?

(౪) ఆహారనియమములు - చాల ముఖ్యము. శరీరమునకు చలువను బలమును శాంతిని గల్గజేయునవియా - ఉత్తేజకములా మొదలగునవి-

(౫) అభ్యాసములు ధారాళమును స్వాభావికము నగు వ్యాయామమును జేయునా ?

(౬) చదువువిద్య యెట్టిది - ప్రాపంచకమును తత్సౌఖ్యములను రుచింపజేయునదియా - సాత్వికమును ఇంద్రియనిగ్రహాదికమును గల్గజేయునదియా ?

(౭) సహవాసము - ఇంటగాని పాఠశాలలోగాని యాధ్యాత్మికాది రుచులుగలవారితోనా, ప్రాపంచికసౌఖ్యములు విలాసములచే నాడింపబడువారితోనా !

(౮) ఆయా దేశకాలముల కనుగుణముగా నాయాజాతులలో జిరకాలమునుండి యేర్పాటయిన యనుజ్ఞలు ఆదరింపబడుచున్నవా-స్వచ్ఛందవృత్తిక్రమాణముగా మనస్సు మార్పబడినదా ?

ఇత్యాదులు, ఇవి మీకును దెలియనివి కావు. కాని వీటిని సరి చేసినగాని వీని సమష్టిఫలితమగు కామోదయము లొంగదను నియమమును పాటించుట మానినారు. పిల్లవాడు వివిధములగు చింతామణి వంటి నాటకములు మిష్టరీస్ ఆఫ్ కోర్ట్ ఆఫ్ లండనువంటి నవలలు పిల్లయు నట్టినాటకములు నవలలు చదువవచ్చును. పైగనుదరచిన

లోపము లన్నియు గల్గియుండవచ్చును. కాఫీ టీ మాదిరి ద్రవ్యముల ననివార్యములగు నభ్యాసములుగా నాగరికతాపదేశమున గ్రహింప వచ్చును. కామోద్దీపకములగు దాంబూలాదుల సేవింపవచ్చును. అందుచే అనగా పైనసూచించిన లోపములు భూయిష్ఠములగుటచే తన దుర్బలశరీరమున ద్వరలోనె ప్రకృతి విజృంభించినచో మాత్రము లాకు జడిసి నిర్బంధములో నుండవలెను. ఇది సంభావ్యమగునా!

దేశహితైషులారా! నిజమాడిన నిష్ఠురముగా నుండుటలో వింతలేదు. నే నేమో లేని నిందల మోపితి ననుకొనకుడు. మీ సదుద్దేశ్యమును శంకించుటలేదు. కాని మీప్రయత్నము మాత్రము వికటముఅనక తప్పదు. సరియగు విషయమునగాక మరియొకచో దెబ్బ గురి పెట్టినారు. అనగా కారణముల సరిచేయనిది కార్యము సరికానేరదు. కామోద్బోధము కానిది కలియుచున్నారని మీరును అనజాలరు. కామోద్బోధమయినమీద బలాత్కారముగా నాపుట పెడదారులకు దీయుటకె హేతువగును. కనుక మీప్రయత్నములను బరిస్థితుల మార్చుటకై వినియోగింపుడు. ఇపుడు బాలబాలికలను జీవయాత్ర కెట్లుసిద్ధము చేయవలెనో ఆవిధానము అనగా విద్యావిధానము మీచేతులలో నున్నది. దానిలో భిన్నాభిప్రాయములు గలవారు వీలగుచో నేకముఖమయిగాని లేక తనుతమ ప్రణాళికల కనుకూలముగునట్లుగాని బాలబాలికల తఱబీతు చేయుడు. ఫలితముల మీరె చూడగలరు. అట్టి దాని కితరులచే "లా" చేయించుట పిచ్చిపని.

పుష్పగిరిపీఠ దేవీనవరాత్రములు.

శ్రీశ్రీశ్రీజగద్గురు పుష్పగిరిపీఠాధిపతులగు శ్రీమదభినవ ప్రౌఢదండ నరసింహభారతీస్వాములవారు గుంటూరుమండలమునుండి వెడలి ప్రకృతము నిజాము రాష్ట్రమున సంచరించుచున్నవారు మధిర తాలూకా చిరుబీరవెల్లిలో నొకటియు జనగాము తాలూకా కుఱుచపల్లి నొకటియు నప్పుడే రెండు చాతుర్మాస్యలుగూడ గడపిరి. తద్దేశజను లత్యంతభక్తిచే నర్చించుచుండిరి. గడచిన రెండుచాతుర్మాస్యల వ్యయమును దద్గ్రామస్థులగు నొకకమ్మాయనచేతను నొక వైశ్యునిచేతనే భరింపఁబడుటయె యద్దానికిఁ దార్కాణము. ఈసంవత్సరపుఁ జాతుర్మాస్యవ్యయము జనగాము వైశ్యసంఘము భరింపనొప్పుకొని ప్రార్థించుటయుఁ గుఱుచపల్లి వైశ్యుఁ డొక్కఁడే భరించి యురుయశము నార్జించియుండెను. చాతుర్మాస్యలనే చేయింపసంకల్పించి కృతార్థులుకాని జనగాము వైశ్యులు శ్రీపీఠముం దోడ్కొనిపోయి దేవీనవరాత్రోత్సవంబుల దివ్యముగా నిర్వర్తింపించిరి. మంత్రశాస్త్రవేత్తలగు నరసింహఘనపాఠిగారు తిరుచినాపల్లినుండి వచ్చి యధ్వర్యులై యుండ నాగమోక్తప్రకారము తత్తన్మంత్రజపంబులు సప్తశత్యాది పారాయణంబులు శ్రీచక్రార్చనము సువాసినీపూజ కన్యకాపూజ మున్నగు సమస్తము జరిపించి మహానవమీదినంబునఁ జండీహోమము పూర్ణాహుతిప్రభృతులతో నవరాత్రదీక్ష ముగించి ప్రతిపత్తిథి మొదలుకొని నిరశనవ్రత మవలంబించియున్న శ్రీస్వాములవారు తద్రాత్రి భిక్షఁ దీసికొనిరి. మఱునాఁటి మధ్యాహ్నము బ్రాహ్మణభోజనానంతరము కల్పోక్తప్రకారము ప్రతిపత్తిథి మొదలుకొని ధృతదీక్షావసనులైయుండుచున్న ఋత్విజులకు సంపూర్ణదక్షిణలొసంగి

యీ సమయమున కాయూరనుండు దంపతులనందఱును నూతనవస్త్రాలంకృతులం గావించి తక్కుంగల ధరణీసురులకును నవీనాంబరముల దయచేసిరి. వేయేల! పక్వాన్నవిశిష్టభోజనము నూతనాచ్ఛాదనాలంకృతి మున్నగు విజయదశమీశోభ యంతయుఁ బృథివీసురులకుఁ బీఠాధిపతులే సమకూర్చి శమీసందర్శనపూర్వకముగా గజారూఢులై నాఁటి రేయి యూరేగి తక్కుంగల సమస్తజనులకును దర్శనమిచ్చి యానందవారిధి నోలలాడించియున్నవారు. ఈ నవరాత్రముల కంతయు నేడెనిమిది వేలరూప్యంబులు పట్టియుండవచ్చును. అందొక వస్త్రములే రెండు వేలకుఁ దక్కువయుండవు. ఇంతటివ్యయముతోఁ గూడిన యీ యుత్సవము దమయూరఁ జేయించిన జనగామ గ్రామవాసులగు పెద్దిరాజయ్య మొదలగువారు ప్రశంసాపాత్రులు. యతులైన తమకు దేనితోఁ బనిలేకున్నను వ్యయప్రయాసల కోర్చి యిట్టి మహాకార్యములఁ గావించు శ్రీస్వాములవారు వందనీయులు. చెంపఁగొట్టి పాలు త్రాగించినరీతి బలాత్కారముగానైనను బలుమందిచే సద్వ్యయము చేయించుచుఁ బీఠపరిచర్యలు చేయించియైనను బెక్కండ్రఁ బోషించు నిట్టి మహనీయులఁ గూర్చి కించిజ్జ్ఞుల మేమి వ్రాయఁగలము?

శ్లో॥ యస్మిన్ జీవతి జీవంతి బహవ స్సతు జీవతు
కాకోపి కిం న కురుతే చంచ్వా స్వోదరపూరణం ॥



లేఖ

బ్రహ్మశ్రీ మండ చినవెంకయ్యగారికి:—

మీరు పంపినవ్యాసము మా యభినవసరస్వతి 1927 సం॥ ఆగష్టునెలపత్రికలోఁ బ్రకటింపఁబడినది. మీరు వ్రాసినవిషయములు సనాతనధర్మానుకూలములుగనే యున్నవి. శైలిమాత్రము పరుషముగా నున్నదనక తప్పదు. ఇదిగాక మనదేశమందు సుప్రసిద్ధపండితులును సనాతనధర్మనిరతులును దుర్మతనిరాకరిష్ణువులునునగు బ్రహ్మశ్రీ మల్లాది రామకృష్ణవిద్వచ్ఛయనులుగారిని బాకయాజితోఁ బోల్చి స్వోత్కృష్టతకై వ్యర్థవివాదములఁ జేయువారిలోఁ జేర్చితిరి. శ్రీచయనులవా రట్టివ్యర్థవివాదములలో నెన్నడును బాల్గొనియుండలేదు. అవసరమైనప్పుడు సనాతనధర్మవిరుద్ధమగువాదముల ఖండించుచు శ్రీవారు వ్రాయుటగలదు. ఇదిగాక యవసరమైనప్పుడు మహాసభలలోఁ గూడ వెనుదీయక నిష్పక్షపాతముగ ధర్మనిర్ణయముఁ జేయుదురు. ఇట్టి వారిని సామాన్యులలో లెక్కించుట యనుచితము. మీరు సనాతన ధర్మాభిమానులని మీయందుఁగల నమ్మకముచే నేను దిరిగి సరి చూడక మీ వ్యాసమును బ్రకటించినందున నిది నాయభిప్రాయమని పాఠకులకు భ్రమ కలుగును. మీ రిక నిట్టి ప్రామాణికపండితనిందలు వ్రాయకుండుటకుఁ బ్రార్థితులు. జరిగిన ప్రమాదకృత్యమునకు విచారము వెలిపుచ్చుటయే కర్తవ్యాంశము.

—• ఇంద్రుఁడు దత్తకులవారలఁ దోడ్కొని వచ్చుట •—

ఆ॥ నియమసంయమములు నిత్యసదాచారములును గలిగి కామమును సహించి
క్రోధము ద్యజించి గురుత వానప్రస్థులగుచు మనిరచట దత్తకులజులు ౪౩౩

సీ॥ చాంద్రాయణవ్రతాచరణులు వెక్కండ్రు షష్ఠకాలాశను ల్పలవంది.
యేకాంతరితభుక్తులింకను గొందఱు. కొందఱు పాషాణకుట్టకులును
దలఁప దంతోలూఖలులు మఱికొందఱు సప్తాశ్వకులుకొందఱంగులోన
పెండినయాకుల నే తినువారు కొందఱ తేకుఁగొండఱ అనిలభక్షకులు మఱియు.
నట్టి యయ్యష్టకులజుల కమరవిభుఁడు కిన్నరులచేత సెంతయు గేయమానుఁ
డగుచు నైరావతంబెక్కి యరుగుదెంచు నంతయును దత్సమీపస్థులైనజనులు.

కం॥ 'మీయాశ్రమమున కింద్రుం డాయాతుండయ్యె ద్విజులార! యాయనకు యథా
న్యాయమయినట్టిపూజను జేయుం' డని చెప్పుటయును జెంది వితాకులై ౪౩౪

కం॥ పులకితవిగ్రహులై యంజలులం బట్టుకొని యెదురువచ్చి వినయమునన్
"దలఁప నిరీహులఁడ. మైనను గలకత మెది యిటు వరాను. గౌతుకమయ్యెన్". ౪౩౫

చ॥ అనుడు మహేంద్రుఁ డో మహీసురాగ్రణులార! త్వదగ్నిహోత్రముల్
ఘనముగ సాఁగుచున్నవె? సుఖంబుగ మీరలు వేదశాస్త్రముల్
దినదినముం బఠించెదరె? దేనను విఘ్నము లేకయుండఁగన్
బొనరుచుచున్నవారె తపముల్? మహనీయులు! చెప్పుఁడీ దయన్. ౪౩౬

తే॥ హాటకేశ్వరమన్నను నఖిలతీర్థమయము. గానిని విడిచి యిచ్చటికుగొండ
కేలయరుదెంచితిరి చలి కిడుములొందఁ? జనుద మరుదెందు మరలఁ దత్స్థానమునకు.

తే॥ తామరసనేత్రు జానకి తలధరించి యట గయాకూపికను భవనాగమందు
భక్తి శ్రాద్ధంబుఁ బెట్టుదుఁ బాఱులార! రండు. మీకందఱకు ఖేచరత్వమబ్బు

కం॥ పిల్లల నిల్లాండ్రను ముదుసళ్ళను శ్రౌతాగ్ని దేవసహితంబుగ నో
భిల్లుముఁ దోడ్కొని నాతోఁ జల్లగ నరుదెందు గగనచారులగుచున్. ౪౩౯

ఆ॥ భద్రమగును మీకుఁ బదపడి యమ్మహాస్థలమునంద యష్టకులజులార!
ప్రేతతృప్తికొఱకుఁ బితృపక్షమున జతుర్దశిని బెట్టుచుండు శ్రాద్ధమును. ౪౪౦

వం॥ అనవుడుఁ బాఱులిట్లనిరి. 'యుచ్చాటు క్రతుమ్ములు మేము తోక్క. మిం
కను నటు వేదశాస్త్రములు గట్టిగఁ బాఠమునేసి స్మార్తులై
మను ఘనసాక్షికు ల్గలము. సమ్మునె వేడఁగ నేల. శ్రద్ధయుం
డినఁ జని వారిముందఱఁ బనిన్ నెఱవేఱిచికొమ్ము నెమ్మదిన్'. ౪౪౧

ఉ॥ నావుడు దేవనాథుఁడను. నాగరులే మఱికొంతమంది భూ
దేవులటం గలారని నుతించితి రష్టకులాగ్రజులార! మీ.

రావిధ మంగయుక్తముగ నన్నిశుభ్రతు లుపరియించి యాజ్ఞికుల్
గావుటయన్న వాస్తవమె కాని గుణంబు ఖపువ్వ మచ్చటన్॥ ౪౪౩

సీ॥ ఒండొరు లీర్ష్యాద్వేషములని తామెంతయుఁ దగవులాడుటలోన దక్షులెపుడు.
నీకఁ గట్టినటిది పొయ్యనిబెట్టినట్టులే మాటలాడిన. లేదు మార్దవంబు.
మఱి దురహంకారపరిపూర్ణు. లాత్మలో నొకరినొక్కరు గెల్వ నూహచాలఁ.
దపముమాటఁదలంపఁ దలనొప్పి. భోగలాలసులును. మఱియు స్త్రీలంపటులును.
నిట్టి దుర్గుణముల కెల్ల నిరవువార. లఖిలసద్గుణనులును మీయందుఁగలవు
హరి ప్రశంసించె మిమ్ముల. నట్లుగాన రావలయుమీరు నాతోడ రమణ నటన్ ”

తే॥ అని యిటు ల్వచియించుడు “నదెకతముగ విడిచితిమిమేము స్వస్థాన. మదుగనేల
కానిపో స్వర్గమార్గంబుఁ గావఁబఱచ్చు బహుసుతీర్థంబు నద్దానిఁ బాయఁగలమె.

శా॥ సీతో నచ్చటి కేము వచ్చునెడలన్ నిత్యంబు నీర్ష్యాసమో
పేతుల్ ద్వేషపరీతులైన స్వజనుల్ సెల్లాగముంజేతు. రా
చేత లూర్కఁతలు కోపషోతువులు. మాచేతం గృతింబైన యొం
తో తీవ్రింబగు తప్తపంబు క్షయమా నోయిందప్ ! యద్దానిచే. ౪౪౫

ఆ॥ అంత మోక్షమునకు నంతరాయముగల్గు. నట్లుగాన నెట్టులరుగుదెంతు ?
మదియుఁగాక యచట మానగ్రభూపాలుఁ డెంతయును బ్రసిద్ధుఁ డీగియందు.

ఉ॥ గుఱ్ఱము లేనుఁగు ల్నగలు గోవులు మున్నగువాని సర్వదా
యొఱ్ఱగనిచ్చుచుండు నతఁ. డొల్లనటన్న నమర్షమూను, నా
వెఱ్ఱినీనిక్కోపమును వీరి విరోధము సైఁచి యొక్కటే
బ్రున్నఁ జేయఁజాలమటఁ బెద్దతిపంబు పులోమజాధవా ! ౪౪౬

చ॥ మనము చలించినం దపము మంచిగ సిద్ధినిబొందనేర. దం
దుఁ ద్యజియింపఁగావలసె దొడ్డదిగ్మైన మదీయధామమున్.
జనపతియిచ్చువానిని వెసన్ గ్రహియించినచోఁ దపంబు నా
శనమగుఁ దప్పకంచు మును సృష్టి వచించుట యీవెఱుంగవే. ౪౪౭

సీ॥ ౧౦ దశనూనాత్నలం దపిలి కాపించిన కటికపుఁ దుల తిలఘాతకుండు.
తత్తిలఘాతకదశకంబునకు దీటు కలుగియు నల వృత్తఘాతకుండు.

శ్లో॥ ౧౦ దశసూనాసమ శ్చక్రీ దశచక్రిసమో ధ్వజీ
దశధ్వజిసమా వేశ్యా దశవేశ్యాసమో నృపః.

ఈ శ్లోకము ద్వితీయాశ్వాసము ౩౦వ పుటలోఁగూడఁ దెనిఁగింపఁబడినది. కాని యక్కడ సాంప్రదాయికార్థము గ్రహింపలేక మఱొకరీతి వ్రాసితిని. అచటఁగూడ నీవైపద్యమునే చదువుకొనునది. ఈ స్థలమున వ్రాయఁబడిన టీక ననుసరించి వైపద్య మింగ్రీస్తీకు.

తద్వృత్తఘాతకదళకంబునకుఁ దుల్య విటసమూహాక్రాంత వేశ్యకాంత.
తద్గళవేశ్యకాంతలకు సమానుండు శిక్షకుండగు నృపశేఖరుండు.
కాన లోభమునకుఁ గైవసంబైయున్న సకలశాగరులకు జతగ మేము.
రమణ రాజోసంగు రత్నాదికమ్ముల నెటుగ్రహింపవలయు నింద్ర! యనుము ౪౫౦

సీ॥ "తండ్రియాజ్ఞ గాదుకు తలఁదాల్పకుంటకుం గొడుకులపైఁ దండ్రి కూర్పమికిని
నత్తపైఁ గోడలు బత్తిచూపమికిని గోడలి నత్త పోరాడుటకును
మగనికిఁ బెండ్లాము మార్మసంగుటకును బెండ్లమున్ మగఁ డేడిపించుటకును
నన్నతోఁ దమ్ముని కానుకూల్యములేమి కన్న తమ్మునితప్పు లెన్నుటకును
నక్క చెల్లెలిసేమంబు నరయమికిని జెల్లె లక్కను గరము ద్వేషించుటకును
జుట్టములు నొండొరు ల్బిట్టు గొట్టుకొనుట కమ్మహాక్షేత్రపుం మహాత్మ్యమ్మె కతము.
ఆ॥ అపురంబుక్రింద హాటకేశ్వరదేవుఁ డున్నవాఁడు. వాని యురుప్రతాప
తపనుఁ డఖిలజనులఁ దపియింపఁజేయుటం బో రొకళ్ళకొకరి కేరుపడెడు. ౪౫౧

కం॥ వినరే సీతాలక్ష్మణు లనఘుండగు దాశరథియు నరుదెంచి యటన్
మనసులుగలియక యొండొరు లనుకోఁదగనట్టిమాట లనుకొను టలుకన్. ౪౫౨

చం॥ అయినను నొక్కమాస మట నాగ్రహవర్జితుఁడై వసించినన్
గయివసమౌను మోక్షము. సుఖంపడు స్వర్గతుఁడై యతేవిధం
బయిదుదినంబులున్న. ననఘాత్ములు! కావున రండు పోద మ
య్యయనముఁగూర్చి. కల్గదిఁక నచ్చటిపాంథుల కీర్ష్య మీపయిన్. ౪౫౩

ఉ॥ వారలు మిమ్ముఁగన్గొనియు వారలఁగన్గొని మీరు నింకఁ గ్రో
ధారుణితాక్షులౌదురని యాత్మఁ దలంపకుఁ డార్యులార! మీ
కేరికి వస్తువాహనము లీయఁడు బల్మిగొనర్చి సామి. యీ
తీరగు మత్ప్రసాదమున. దీనికి సందియమొండ దెంత యున్. ౪౫౪

కం॥ మీ పుత్రులకుం బౌత్రుల కేపురుషులు కన్యకలను నీయంగలరో
యాపురుషులకున్ వెయిరెట్లొ పుణ్యము గలుగు బ్రాహ్మణాగ్రణులారా! ౪౫౫

కం॥ రవి కన్యాగతుఁడగునెడ నెవఁడు గయాకూపి రాక నెంతయు శ్రాద్ధం
బు విధించెడినో గయాశ్రాద్ధవిధికి వెయిరెట్లుఫలము తక్కరగతవా. ౪౫౬

ఆ॥ శ్రాద్ధమునకుమీరు చనుదెంచరేని నాతోడనిప్పుడటకుఁ జూడుఁ డేను
దపము భంగమొంద శపియించియేగుదు. నెఱిఁగి సత్వరముగ నరుగుదెండు" ౪౫౭

కం॥ అనియీవిధమున ననియుని గొన కింద్రుఁడు తనదు కనులకొన లెఱ్ఱఁగఁజే
సినఁ గని చనుదే లేచిరి యొనమంద్రుకొలాలపెద్ద. లెవరన వారల్ — ౪౫౮

సీ॥ కశ్యపుఁడను పేరఁ బ్రఖ్యాతిఁ బ్రథముండు కౌండిన్యుఁడన ద్వితీయుండు పరఁగు.
నస్థాశవాహనుం డొగిని తృతీయుండు. శాక్యపుఁడగుఁ జతుస్సంఖ్యవాఁడు.
ద్వ్యష్టుఁడు వాఁబడి యెడిధీరుఁ డైదవవాఁడు. డగును షష్ఠవాపుఁ డాటకుఁడు.
కౌశిష్ఠలాక్షిక్ష్య గలవాఁడు సప్తముం డగు ద్వ్యకసంజ్ఞకుం డష్టముండు.
సీకులాష్టకమును గాక యగ్నిష్వాత్తముఖరులౌ పితౄళ్ళు మొట్టమొదలె.
యశ్చనీయులైన యట్ల విశ్వేదేవతలను బిలువఁబంచెఁ గులిశధరుఁడు. ౪౫౯
అవ్విధంబున వారి కాహ్వానమంపి కదలెఁ గడుశ్రద్ధమై జమత్కారనగరి.
కపుడె లోకపితామహుం డైన బ్రహ్మ చనియె శ్రాద్ధార్థమై తాను సరిగ గయకు.
కం॥ ఆయనచేఁ బిలువంబడి యాయమరేంద్రుండు పెట్టునట్టి శ్రాద్ధమునం
దాయానంబొనరింపక పే యరిగిరి గయకుఁ దాము విశ్వేదేవుల్. ౪౬౧

—• ఇంద్రుఁడు విశ్వేదేవతల శపించుట •—

కం॥ వేగంటియుఁ దత్పురమున కేగి గయాకూపి నాడి యెంతయు శ్రద్ధన్
దాఁ గుతపకాలమందున "నాగచ్ఛంతు పితర" యని యాహ్వానింపన్. ౪౬౨
ఆ॥ దేవరూపులగుచు దివిమైఁ గొందఱుఁ బ్రేతరూపులగుచుఁ బ్రీతిఁ గొంద
ఱంద రరుగుదెంచి యష్టకుల బ్రాహ్మణుల సకాశమందు నిలువఁబడిరి. ౪౬౩
కం॥ కానీ విశ్వేదేవులు కానంబడ రైరి యందుఁ. గాలవిలంబం
బేని సహించి తదీయాయానంబున కెదురు చూచె హరిహయుఁ డచటన్. ౪౬౪
ఆ॥ అగ్రపూజ్యులగుట నవ్వారి రాకకై యెదురు చూడఁజూడ నివ్విధమున
నింతలోన నారదర్షి యేతెంచి యయ్యింద్రుతోడ సరవి నిట్టులనియె. ౪౬౫
కం॥ "విశ్వేదేవులు గయకున్ విశ్వస్పృహాహూతులగుచు వేంచేయఁగ నా
కేశ్వర! మాచితి నీపై విశ్వాసమెయున్న నేల పెడఁబుదు రటకున్". ౪౬౬
కం॥ అనియిట్టివిధమునఁ గలహాశనముని వచియించుటయును శతమఖుఁ డటనుం
డినభూమిదేవులెల్లరు వినఁ గోపావిష్టుఁడగుచు వే యిట్లనియెన్. ౪౬౭
శా॥ "విశ్వేదేవులు తేకె పెట్టుకొను నీవేళం బితౄశ్రాద్ధ. మీ
విశ్వంబందున నిల్లై యుల్లరుము గావింపంగ లా. రిందుఁ ద
ద్విశ్వేదేవుల కగ్రిపూజయిడి యావెన్కం గృతశ్రాద్ధము
క్తశ్వైశేయుపమాయు దూపగమునిం దాఁబడ్డ వర్షంబటుల్". ౪౬౮
కం॥ అనియిట్లు పలికి స్వారాట్టని మును హూతులైన నిదిజులందఱకుం దా
నొనరిచె శేకోద్దిష్టములను సాకల్యముగ నో యిలావిభుచంద్రా! ౪౬౯

ఆ॥ ఇట్టితఱిం జెవ్వరెవరికిఁ బిండంబు వైవఁబడెనో వారివారి కైన
యాతనలు వాసియొకటి హాహాహాయా! వినుమంచు బయలునుండి సరవి బయలు వెడలె.

క॥ "ప్రేతలగుచు నపగతసంప్రీతిని మనువారి కెల్లఁ బిండములిడి యా
ప్రేతత్వంబును బాపితి వైతే మురిభూ! త్వదీయ దయయెంతదయా. ౪౨౧

ఆ॥ యుద్ధ్యమానులగుచు నొరగి స్వర్గంబున దివ్యరూపములను దేజరిల్లు
వారు మొక్కులెరి వాసవా! నీ పెట్టు శ్రాద్ధమునను నీప్రసాదమునను." ౪౨౨

క॥ అని యిట్లు బయలు వెడలుడు విని యనిమిషపతి ప్రమోదవివశత హాహా
యని తత్తీర్థమహాత్త్వము వినుతించెఁ గరంబు. నట్టి వేళను సరిగన్. ౪౨౩

శా॥ వేధశ్శ్రాద్ధము పూర్తిచేసి గయ విశ్వేదేవత ప్రీతి స్వ
ర్నాథున్ డాయఁగవచ్చి "వెండియును గార్యం బింద్ర! శ్రాద్ధంబు ని
ర్బాధం బొనది మత్సనాథమయినం బాడౌను లేదన్నచో.
నీధర్మంబు గ్రహించి శ్రాద్ధఫల మెంతే నొంద నూహింపుమా. ౪౨౪

ఆ॥ తాత ముత్తవెుదలు తాఁ బిల్చుటం జేసి గయకు నేగి శ్రాద్ధకర్మమును ము
గించి నీకు శ్రాద్ధకృత్యంబునకు దవ్వునుండి వచ్చియుంటి హే మహేంద్ర!" ౪౨౫

చం॥ అనవిని పాకశాసనుఁ డాగ్రహపూరితుఁడై "ధరిత్రి నీ
దినము మొదల్గ నెంతయును దీనత మిమ్ములఁ బిల్చి శ్రద్ధమైఁ
బొనరుప బద్ధశ్రాద్ధ మటుపూర్వము పెట్టిన శ్రాద్ధమునన్ ఫలం
బును నిడఁజాల వీరలు కుబుద్ధిని జేసిన చేఁత వెల్లనన్. ౪౨౬

క॥ ఏకోద్దిష్టంబుల నరలోకంబున నెల్లవారలుం జేయఁగ లా
భీకరణిఁ గట్టుచేసితి. మీ కిటఁ బనిలేదు పొందు మీ యుండ్లకికన్. ౪౨౭

క॥ భూతప్రేతాధికమగు నేతచ్ఛ్రాద్ధక్రియలకు హేతువయిన యే
జాతియు విశ్వేదేవులు ప్రోతురో యద్దాని నేను బ్రోచెద నింకన్. ౪౨౮

ఆ॥ యత్నపూర్వకముగ యజమానుమేన సంతోషజనంబొనర్చి యోజ శ్రాద్ధ
మేను వాతవెునర్చ నేగడు నయ్యావి దూరదూరమునకు ద్రుతముగాను" ౪౨౯

క॥ అని గంభీరంబగు వాణిని విశ్వేదేవతలకు నిష్ఠురముగ వా
కొని మఱి "వీరలు లేకుండనె శ్రాద్ధము పెట్టుఁడింక వారగరు!" లనుమున్ ౪౩౦

ఆ॥ అట్లు మునిరివార. లంత విశ్వేదేవతలు కుగర్భిమునిఁగి పలవరింపఁ
గనులనుండి నీళ్ళు కాల్వలై పాఱెను ధరణితలము నెల్లఁ దడుపుకొనుచు. ౪౩౧

క॥ ఆవెచ్చని కన్నీటం గ్లావితమగు నేలపైని బ్రభవించెను భూ
శాఖలియు నందేముల సంఖ్యావర్జితముగను వింటె యానర్తపతీ! ౪౩౨

సీ॥ కప్పు వైచినయట్లు కంటికింగనుపట్టు బహుదీర్ఘమగు కోఱపండ్లతోడఁ
గఱకుకొయ్యలమాడ్కిఁ గడునిక్కిపొడిచి వంచిన వంగనటువంటి చెవులతోడఁ
గొసలువోఁద్రుంచిన కుశలవిధంబుగాఁ జక్కనిల్చిన శిరోజములతోడ
నగ్నికణంబుల ననుకరించుచు బిట్టు రక్తంబుగ్రక్కు నేత్రములతోడ
నతిభయంకరంబులౌ ప్రాణులొకకొన్ని యండములను జననమందిలేచి
శాపనిహతులైన సకలవిశ్వేదేవతలగుఱించి యిట్లుపలికెనపుడు. ౪౭౩

కం॥ "మాకందఱికినిమిక్కిలి యాఁకలి యగుచున్న దితరమతుకగంబో. మీ
వాకవధరించి వేగమ మాకుఁ భోజనమునిడుట మంచిదిమీకున్". ౪౭౪

కం॥ అనియిటువాక్రుచ్చుటయును విని వారల కిట్లులనిరి విశ్వేదేవుల్.
జనలోకంబున మమ్ములవిశాగ శ్రాద్ధములు శ్రద్ధఁ బెట్టెదరింకన్. ౪౭౫

ఆ॥ వానియందొసంగు వరభోజనంబులఁ గుడువుఁ డేగిమీరు కొడుకులార!
యనియిట్లువచించి యరిగిరి బ్రహ్మలోకమునకపుడు వారు కష్టముగను ౪౭౬

ఆ॥ అరిగి కేలుమోడ్చి "యార్య! నీచేమేము ప్రాజ్ఞమంత్రితులము శ్రాద్ధమందుఁ.
గాన మున్నెవచ్చి గయలోన శ్రాద్ధనిర్వర్తనంబు సేయవల్లనిచ్చె. ౪౭౭

కం॥ తనశ్రాద్ధమునకెముందుగఁ జనుదేరము మేమటంచు సక్రోధుండై
ఘనవాహానుండు మమ్ములఁ బనివడి శపియించె శ్రాద్ధబాహ్యులు గాఁగన్. ౪౭౮

కం॥ నీసన్నిధి కరుదెంచితి మోస్రష్టా! మమ్ము శ్రాద్ధయోగ్యులు గాఁగన్.
జేసి కరుణింపు మనుటయు నాసారసయోని యతికృపాళుండగుచున్. ౪౭౯

కం॥ సహితద్విశ్వేదేవుఁడు సహకూశ్మాండగణుఁడగుచు శక్రునికడకున్.
రహిఁ బయనమయ్యె. నా వృత్రహుఁడచట దివౌకసులకు శ్రాద్ధక్రియలన్. ౪౮౦

—♦ బ్రహ్మ విశ్వేదేవతల ననుగ్రహించుట ♦—

కం॥ నిర్వర్తించినవాఁడై సర్వంసహఁ దీర్థయాత్ర సలుపఁగడఁగె. న
ప్పిర్వురు నొకచోఁగూడ సుపర్వేశుఁడు సరవి నర్ఘ్యపాద్యంబులతోన్. ౪౮౧

ఆ॥ ఎదురుగానుబోయి యిచ్చియవ్వాని సాష్టాంగముగనుమ్రొక్కి ప్రాంజలియయి
స్వాగతంబునీకుఁ జతురాస్య! నా జన్మత్రయముగూడ నీదుదర్శనమున. ౪౮౨

కం॥ తెలియఁగఁబడినది. పూర్వము సలిపితి శుభకర్మమేను. సలుపుచునుంటిన్.
సలుపుదుఁ బరలోకంబునఁ. గలదంతయు వ్యక్తమయ్యె గట్టిగ నాకున్. ౪౮౩

తే॥ అంతయును నిర్వహించెద. నట్లుగాన నిస్పృహుఁడవైన నీవును నేఁడిటేల
రావలసివచ్చెనో చెప్పు రయమనుచును నింద్రుతోడఁ జతుర్ముఖుం డిట్లులనియె.

ఆ॥ "ఏరిఁబిల్వకుండ నేను శ్రాద్ధంబుఁ బెట్టవలనుపడదొ ప్రీతితోడ
వరగపూజ్యులైన యట్టి విశ్వేదేవతలను శ్రాద్ధబాహ్యతములుగాను. ౪౯౭

తే॥ చేసితివిగాన నటువంటిచేఁతఁజేసినట్టి నీచే నమంగళ మాచరితము.
అప్రమాణంబుగావించి తఖిలమైనశ్రుతుల స్మృతులను. నీక నేమిగతియొకొ యింక

శా॥ వీరింబూర్వము నేనుబిల్చితిని. నావెన్కన్నిమంత్రించితి.
వీరలిం బరికింప వీరియెడఁ దప్పేలేదు. కావన్ బహి
ష్కారంబున్ మరలింపు. శ్రాద్ధమున యోగ్యత్వంబు గోల్పోకయున్
వీర ల్వందురుమన్నవారు మిగులన్ వీక్షింపు మాఖండలా! ౪౯౮

కం॥ ఏతత్పూర్వకముగనగు నాతతశ్రాద్ధంబు సఫలమగునని మును సం
ప్రీతివచించితి బ్రాహ్మణజాతమున. కసత్యమెట్లుసలిపెదు దానిన్". ౪౯౯

కం॥ అనియిటువక్కాణించుడు "ననఘా! నేనును దురాగ్రహంబున శపియిం
చినవాఁడఁ. గాన నానుడి యనృతంబెటుగాకయుండు నటుచేయుమిఁకన్".

కం॥ అనవుడు వెండియు వనజాసనుఁడిట్లను. "యుష్మదుక్తి సత్యంబగున
ట్లొనరించెద విశ్వేదేవనిమిత్తం బాలకింపు వాసవ! దానిన్. ౫౦౦

కం॥ ఏకోద్దిష్టంబని కడువీఁకను నేశ్రాద్ధమీవు విశ్వేదేవుల్
లేకుండఁ బెట్టుమంటివొ పాకారీ! యది పెట్టఁబడు లోకులచే. ౫౦౧

ఆ॥ కాని ప్రేతపక్షగతమాచతుర్దశియందె శస్త్రహతుల కది సమగ్ర.
మాచృతాహమునను నట్లు విశ్వేదేవతావివర్జితముగఁ దద్ద్విజాళి. ౫౦౨

కం॥ సలిపినశ్రాద్ధమునను ఫలమొలయును మద్వాక్యమహిమ. నొరు లీరీతిన్.
సలిపిన ఫలముండదు నాపలుకున నిస్సంశయముగ బల్యభియాతీ! ౫౦౩

ఆ॥ శస్త్రనిహతిఁజచ్చు జనునకుఁ దచ్చతుర్దశినిగాక యితరతరుణమునను
సలుపఁదగదుశ్రాద్ధ మలఘువిశ్వేదేవతావివర్జితముగ దేవనాథ! ౫౦౪

కం॥ సలుపంబడుచో భూతంబులు తచ్ఛ్రాద్ధాన్నమెల్ల భుజియించు"నటం
చల బ్రహ్మ యీవిధంబునఁ బలుకుటయును సమ్మతించె వజ్రధరుండున్. ౫౦౫

కం॥ లోకపితామహుఁడగు తన్నాకిజ్యేష్ఠునిగుఱించి వినయసంయుతులై
వాకొనిరి యీవిధంబున వీఁకను దదనంతరంబ విశ్వేదేవుల్, ౫౦౬

కం॥ "మాకన్నిటం బుట్టెరి యీకొడుకులు క్షుధితులగుచు. నిచ్చితి మేమున్
బాకారిమీఁదియులుకను మాకుంజెడినట్టి శ్రాద్ధమఖముల దేవా!

కం॥ కావున నస్మద్వాక్యము నా వాసవువాక్యమును యథార్థంబగు న
ట్లే యాలోచించి కరుణ మావారందఱకిఁ దృప్తి మతిశయిల్లఁగలుగఁగా ౫౦౯

తే॥ మంచియాహారమును నిరూపించి ప్రోవు" మని కరంబిటు ప్రార్థింప విని విధాత
"బ్రాహ్మణులు శ్రాద్ధవేళలఁ బాత్రములకుఁజుట్టు భస్మంపు రేఖలం బెట్టుచుండ్రు.

కం॥ ఏకోద్దిష్టమొ పార్వణమో కాకింకొక శ్రాద్ధమో యగుఁగా కా
రేకలు లేకుండినచో మీకాదుకులు గుడుచునది సమృద్ధిగ నచటన్. ౫౧౦

ఆ॥ భాష్పములను దశపఁబడుట భూమి కుశబ్దవాచ్యయయ్యె. దానివలనఁ బుట్టె
నందఱకును. దానఁ బైరి వీ కాకనఁ గూశ్మాండులనుచు ఖ్యాతి నందఁగలరు" ౫౧౧

కం॥ అని పేరుపెట్టి వారల కొనరించి ముత్తెఱంగులుగను నొగి నగ్నికి వా
యువన కాదిత్యున కర్పించినవాఁడయి యీవిధమునఁ జెప్పెను మరలన్. ౫౧౨

మ॥ "యజురాఖ్యంబగు వేదమందుఁగల యా "యద్దేవ" యన్బు క్రియన్
బ్రజ లవ్వారికి భాగమీయనగు. నింకం గోటిహోమముఖములో
నిజభాగంబున వీరు తృప్తులగుచున్ నిశ్చింతమైయుండు" రం
చజుఁడీరీతి వచించి తత్క్షణమునం దంతర్ధిఁ జెందెం జుమీ. ౫౧౩

కం॥ ఆవిధముగాను విశ్వేదేవతములు ప్రీతులైరి. తత్కూశ్మాండా
ఖ్యావళియు విశేషించి ముదావృతమయ్యెను నరేంద్ర! యాలించితొకో. ౫౧౪

తే॥ అట్లు కూశ్మాండజంబగు నగడువలన బ్రాహ్మణులు శ్రాద్ధములయందు భస్మరక్ష
సలుపఁగడఁగిరి. నాగరబ్రాహ్మసురాళి కీదృశంబగు రక్షలే. దేలయునిన ౫౧౫

ఆ॥ వారి స్థానమందె మీఱి కూశ్మాండములె జననమందుకతన సదయమగుచు
వారి శ్రాద్ధములను గోరవు ఛిద్రముల్. భర్తృయజ్ఞుఁడిడెవె భస్మరక్ష. ౫౧౬

తే॥ హరిహాయుండును బరమేష్ఠియరుగు పిదపఁ దచ్చమత్కారనగరస్థ ధరణిసురుల
కందఱకిని కృతాంజలియగుచు వినయమెంతయును దోఁప భక్తిమై నిట్టులనియె.

తే॥ వినుఁడు నా మాట నాగరవిప్రులార! వినినతరువాతఁ జేయుఁడవ్వేఁక దాని.
దేవదేవుఁడయిన శూలి దివ్యలింగమేను స్థాపింపఁదలఁచితి నీ పురమున" ౫౧౭

చం॥ అని యిటులన్ వచించుటయు నర్హతమంబగు స్థానమెక్కడ
య్యనిమిష నేతకున్ మహీసురావళి చూపెను. దత్స్థలంబునన్
ఘనమగు లింగమున్నిలిపి కైవసముం బొనరించి వారికిన్.
జనెఁ ద్రిదివాలయంబునకు స్వాంతము రంజిల నమ్మహేంద్రుఁడున్. ౫౧౮

౮ బేలూరి రామన్న గుప్తగారు, సదాశివుని పేట

౯ రాయచూరి బండేరావుగారు, అయినాపురం.

౧౦ రాచూరి సుబ్బయ్యగారు - శ్రీ శ్రీ విరూపాక్షసంస్థాన ప్రధానమంత్రి

౧౧ ఘంటంభట్లుగారి వెంకటభుజంగముగారు - ముసలాపురం

౧౨ దండు గుండేరావుగారు, కరణము - ముసలాపురం

౧౩ తిగుళ్ళ కృష్ణారెడ్డిగారు. పటేలు - ముసలాపురం

౧౪ కాకుమాను హనుమయ్యగారు, నర్సారావుపేట

౧౫ తిప్పరాజు కామేశ్వరరావుగారు, కరణం, దుగ్గిరాల

౧౬ భాస్కరరాయుని వెంకట రామయ్యగారు, వంగపల్లి

౧౭ నరసింహస్వామివారు, యాదగిరి

౧౮ బీరకాయల హనుమంతరావుగారు, రాయగిరి

౧౯ జూలూరి వెంకటరత్నముగారు, వకీలు, గుంటూరు

౨౦ మెదక్ కిషన్ రావు దేశముఖుగారు, నల్లపల్లి

౨౧ జానపాటి సుబ్రహ్మణ్యంగారు, ప్లీడరుగుమాస్తా, గురిజాల.

౨౨ లింగాల సీతారామరెడ్డి బండారెడ్డి దేశముఖుగార్లు-నారాయణపురం

౨౩ కవులూరి నరసింహారావుగారు, తాలూకా గుమాస్తా-నర్సారావుపేట

౨౪ గోపేటి వేణుగోపాలరావుగారు, పోలీసుసబిన్‌స్పెక్టరు, ప్రత్తిపాడు

౨౫ రావికొండ వెంకటరామయ్యగారు,యెనమదల

౨౬ కప్పగంతు సుబ్బారావుగారు - పోలీసుసబిన్‌స్పెక్టరు - బెల్లంకొండ

౨౭ మండ చినవెంకయ్యగారు, దండమూడి.

౨౮ శ్యామాపంతుల గోపాలరావుగారు - హైదరాబాద్.

౨౯ కన్నయ్యగారిసంగయ్యగారు-ముసలాపురం

౩౦ చక్కలం పాపయ్యగారు-ముసలాపురం

౩౧ తాళ్ళవెలిమె లింగన్న మొకద్దంగారు-గడిపెద్దాపురం

౩౨ కిషన్ రావు దేశపాండ్యాగారు తాళ్లపల్లి

౩౩ సుబ్బారెడ్డి దేశముఖుగారు, క్షీరసాగరం.

౩౪ చివుకుల శ్రీరామశర్మగారు- నాగులుప్పలపాడు

౩౫ గజవాడ వెంకటాచార్యులుగారు, అల్లాదుర్గము

౩౬ కాకిరాల రామచంద్రయ్యగారు, మముదాపురము

౩౭ లక్ష్మీనారాయణ గౌడు సెట్టిగారు, అందోలు

౩౮ ఇటికాల రాజేశ్వరరావుగారు - వకీలు కంభంమెట్టు

౩౯ వెలమకన్ని శోభనాద్రిరావుగారు - శోభనాద్రిగూడెం.

౪౦ సారపరాజు వెంకటలక్ష్మీనరసింహారావు దేశముఖుగారు - తమ్మవరం.

౪౧ తిరుమలవల్యాక్ చక్రవర్తి వరదాచార్యుల అయ్యవార్లంగారు - కాకాపురం.

౪౨ కొండంభట్లుగారి వెంకన్న గారు. గుమ్మడిదల

అభినవ సరస్వతి

సంపాదకుఁడు - నాగరఖండస్వర్ణకారవ్యవహారాది బహుగ్రంథకర్తయగు
జానపాటి పట్టాభిరామశాస్త్రి.

ఇది, యొకమాసపత్రిక. ఇందు వర్ణాశ్రమధర్మబోధక గ్రంథములును విమర్శనములును వ్యాసములును బ్రకటింపఁబడును. చందా సం|| 1 కి రు 3-0-0

ఈ కార్యస్థానమున వెలకుదొరకు పుస్తకములు.

1	కరిణీకోద్ధారిణి [పూరె వీరభద్రకవి] ...	0	4	0
2	వాసంతికాపరిణయ నాటకము ...	0	4	0
3	కంసవధ నాటకము ...	0	8	0
4	చమత్కారమంజరి (సింహాద్రి వెంకటాచార్యులు)	0	4	0
5	విరూపాక్షపీఠగురుపరంపర ...	0	2	0
6	నీతిగీతులు (సుమతిశతకమునకు సంస్కృతము) ...	0	2	0
7	విశ్వబ్రాహ్మణశబ్దఖండనము, బ్రాహ్మణశబ్దవిచారము	0	2	0
8	విగ్రహారాధన ఖండనఖండనము ...	0	4	0
9	చిత్తూరుజిల్లాతీర్పు విమర్శనము (పత్రికాధిపతి) ...	0	4	0
10	సంగదోషము ...	0	3	0
11	అస్పృశ్యతానివారణ ఖండనము(మల్లాది రామకృష్ణచయనులుగారు)	0	8	0
12	వత్సలనీతిశతకము ...	0	1	0
13	శివానందలహరి (తంగెడ రామకృష్ణకవి) ...	0	4	0
14	నర్సారావుపేట శతావధానము (తిరుపతి వెంకటీయము)	0	3	0
15	పశ్యాంపుశ్యాం ...	0	2	0
16	పశ్యశబ్దవిచారము ...	0	2	0
17	పురశ్చరణము ...	0	2	0
18	శంతనురాజచరిత్ర ...	0	14	0
19	వర్ణవ్యవస్థ ...	0	4	0
20	స్వర్ణకారవ్యవహారము ...	1	8	0
21	శుద్ధాంధ్రహరిశ్చంద్ర చరిత్రము ...	0	10	0
22	అభినవశాకుంతల నాటకము ...	0	8	0
23	సూతసంహిత-ఆంధ్రము ...	2	0	0
24	స్కాందమహాపురాణాంతర్గతనాగరఖండము (౧ సంపుటము)	1	0	0
25	డిటో నాగరఖండము (౨ సంపుటము)	1	8	0
26	భారతీయప్రబోధము (పిశుపాటి చిదంబరశాస్త్రి)	0	4	0
27	ధర్మనిర్ణయము.	0	4	0
28	భారతీకథాతత్త్వనిర్ణయము(మల్లాదిరామకృష్ణవిద్వచ్ఛయనులుగారు)	0	4	0

అభినవసరస్వతీకార్యస్థానము, జానపాడు, పిడుగురాళ్ళపోస్టు,
గుంటూరు జిల్లా.